క్లుప్తంగా

'భోగితల్లి'కి ప్రత్యేక అలంకరణ


ప్రత్యేక అలంకరణలో భోగితల్లి అమ్మవారు

సీతానగరం: మండలంలోని పెదబోగిలి భోగి తల్లి అమ్మవారికి ఆలయ నిర్వాహకులు బుధవారం ప్రత్యేక అలంకరణ చేశారు. నాలుగు గ్రామాలకు కల్పవల్లిగా పేరొందిన భోగితల్లి అమ్మవారి జాతర జరుగుతున్నందున ప్రతి బుధవారం ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

నేడు భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు

పార్వతీపురం: భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను గురువారం నిర్వహించనున్నట్టు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి ఎస్.కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత కార్యాలయంలో ఉదయం 10.30లకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నగర, ఉప్పర, వెనుకబడిన తరగతులు సంఘ నాయకులు, సభ్యులు పాల్గొంటారని తెలిపారు.

బాధ్యతలు చేపట్టిన పీఏసీఎస్ చైర్మన్


పీఏసీఎస్ చైర్మన్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురం టౌన్: వైఎస్సార్‌సీపీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన సమయంలో గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. పార్వతీపురం పీఏసీఎస్ చైర్మన్‌గా కాపారపు సత్యనారాయణ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జోగారావు సత్యనారాయణను అభినందించారు. ఈ ప్రాంత ప్రజల రైతుల సంక్షేమానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సభ్యులు, పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన ఇంటర్ విద్యార్థులు


రెడ్డి సరోజిని, సీహెచ్ దివ్య, ఆర్.సరోజిని

సీతానగరం: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. కళాశాలకు చెందిన సీహెచ్ దివ్య 909(ఎంపీసీ) మార్కులు, రెడ్డి సరోజనీదేవి 881 (ఎంపీసీ) మార్కులు సాధించారు. అలాగే ఆర్.సరోజిని 881(బైపీసీ) మార్కులు సాధించినట్టు ప్రిన్సిపాల్ బి.రేణుక తెలిపారు. విద్యార్థులను పలువురు అభినందించారు.

పాడి రైతుకు నష్టపరిహారం అందజేత


బాధిత రైతుకు నష్ట పరిహారం అందజేత

సాలూరు: మండలంలో మామిడిపల్లి గ్రామంలో ఇటీవల విద్యుదాఘాతానికి గేదె మృతి చెందగా బాధిత పాడి రైతు ఏనుగుల రామకృష్ణకు రూ.40 వేలు నష్ట పరిహారాన్ని పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు సువ్వాడ రామకృష్ణ బుధవారం అందజేశారు. విద్యుదాఘాతానికి గేదె మృతి చెందడంతో తన జీవనోపాధిని కోల్పోయానని తనను ఆదుకోవాలని రైతు తెలపగా వెంటనే ప్రభుత్వానికి తెలియజేసి ఈ నష్టపరిహారాన్ని అందించారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు


మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రసాద్

సీతానగరం: మండలంలోని తాగునీటి ఎద్దడి నివారణే లక్ష్యంగా మంచినీటి పథకాలు, బోర్లు మరమత్తులు చేపట్టడం జరుగుతోందని ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. పెదబోగిలి యానాది వీధిలో నూతనంగా వేసిన బోరు పనులను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని యానాది వీధి ప్రజలు తమ దృష్టికి తేగా తగు చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో మెకానిక్ సత్యనారాయణ, సర్పంచ్ జె.తేరేజమ్మ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న పాలనపై పెరుగుతున్న విశ్వాసం

- మెగా పీపుల్స్ సర్వేలో వెల్లడి
- మళ్లీ జగనన్నే సీఎం కావాలి
- ఎమ్మెల్యే అలజంగి జోగారావు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు


ప్లకార్డులు ప్రదర్శిస్తున్న సచివాలయ కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు

సీతానగరం: రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనపై కోట్ల మంది ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని మెగా పీపుల్స్ సర్వేలో వెల్లడైంది, అలాగే పార్వతీపురం నియోజకవర్గంలో 70 వేల కుటుంబాలు జగనన్నపై విశ్వాసం వ్యక్తపరిచారని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. మండల కేంద్రంలోని సీహెచ్ శంకరరావు కల్యాణ మండపంలో సీతానగరం, బలిజిపేట మండలాల సచివాలయ కన్వీనర్లు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా పీపుల్స్ సర్వేలో వస్తున్న ఫలితాలు, ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తున్నాయన్నారు. ఏప్రిల్ 7వ తేదీ నుండి జగనన్న ప్రభుత్వ పాలనపై నిర్వహించిన పీపుల్స్ సర్వేలో తొలి 15 రోజుల్లోనే రాష్ట్రంలో కోటి కుటుంబాలు పాల్గొనగా జగనన్న పాలనకు మద్దతుగా 79 లక్షల మందికి పైగా మిస్డ్‌కాల్ వచ్చాయన్నారు. పార్వతీపురం నియోజకవర్గంలో 75 వేలు కుటుంబాలు ఉంటే అందులో 70 వేల కుటుంబాలు ఇప్పటికే సర్వేలో పాల్గొన్నాయని పేర్కొన్నారు. పార్వతీపురం నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా నవరత్నాలు అమలులో భాగంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేసే ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న పీపుల్స్ సర్వేలో వస్తున్న ఫలితాలను చూస్తున్న ప్రతిపక్ష పార్టీ నాయకులు ఉలిక్కి పడుతున్నారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నాయకులు, కార్యకర్తలు తిప్పి కొట్టడానికి సిద్ధం కావలసిన అవసరం వచ్చిందన్నారు. పార్వతీపురం నియోజకవర్గంలో రూ.280 కోట్లతో మట్టిరోడ్లును బీటీరోడ్లుగాను, రూ.320 కోట్లతో మంచిటి సాకర్యాలు, కోట్ల రూపాయిలతో 12.6 వేల మందికి పక్కా గృహాలు(జగనన్న కాలనీలు)మంజూరు జరిగిందన్నారు. సమావేశంలో జగనన్నే మా భవిష్యత్తు అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా కమిటీ జిల్లా చైర్మన్ వి.నాగేశ్వరరావు, రెండు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై తస్మాత్ : డీఐఓ


నీరు నిల్వ ఉన్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న డీఐఓ డాక్టర్ టి.జగన్‌మోహన్‌రావు

సీతానగరం: గ్రామాల్లో వస్తున్న సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పంచాయతీ పాలకులు దోమలు నివారణకు సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి టి.జగన్‌మోహనరావు అన్నారు. రెడ్డివానివలసలో జ్వరాలున్నాయన్న విషయం తెలుసుకుని బుధవారం ఆయన గ్రామాన్ని సందర్శించారు. సీతానగరం పీహెచ్‌సీ డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచితవైద్య శిబిరాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. దోమలు నివారణకు సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న వారికి గృహ సందర్శనలు చేసి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జెరూషా, వైద్యారోగ్య శాఖ సబ్ యూనిట్ అధికారి ధనుంజయరావు, సూపరు వైజర్లు సింహాచలం, జయగౌడ్, వైద్య సిబ్బంది, సీపీఎం నాయకులు లక్షున్నాయుడు, రమణమూర్తి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పెదపెంకిలో ఫ్యామిలీ డాక్టర్


వైద్యసేవలు అందిస్తున్న వైద్యాధికారిణి క్రాంతి కిరణ్మయి

బలిజిపేట: బలిజిపేట పీహెచ్‌సీ పరిధిలోని పెదపెంకిలో వైద్యాధికారిణి క్రాంతి కిరణ్మయి బుధవారం ఫ్యామిలీ డాక్టర్ సేవలను అందించారు. గ్రామంలో 70మందికి, కేంద్రం వద్దకు రాలేని వారికి ఇంటికి వెళ్లి వైద్య సేవలను అందించారు. ఆరోగ్య రీత్యా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతంలో నివసించే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఇంటి వద్దకే వైద్యులు వచ్చి వైద్యసేవలు అందించడం జరుగుతుందని వైద్యాధికారిణి క్రాంతి కిరణ్మయి తెలిపారు. సీహెచ్‌ఓ ఎస్‌పీ రమణ, డీఈఓ ప్రసాదు, సత్య, గౌరీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.


సీతానగరం: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ఉషారాణి

సీతానగరం: ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా రోగుల ఇళ్లకే వైద్య సేవలు అందుతున్నాయని పీహెచ్‌సీ డాక్టర్ పి.ఉషారాణి అన్నారు. మండలంలోని బక్కుపేటలో బుధవారం 104 సంచార వైద్య కేంద్రం ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ నిర్వహించారు. వైద్య సిబ్బంది, 104 సిబ్బంది దుర్గాప్రసాద్, ప్రసాద్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాల నిర్వహణపై దర్యాప్తు


వంజరంపేట ప్రాథమిక పాఠశాలలో దర్యాప్తు చేస్తున్న ఉప విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ

బలిజిపేట: వంజరంపేట పాఠశాల నిర్వహణపై అందిన ఫిర్యాదు మేరకు ఉప విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ బుధవారం దర్యాప్తు చేశారు. పాఠశాల నిర్వహణ సక్రమంగా లేదని అందిన ఫిర్యాదుపై విచారణ చేశారు. ఫిర్యాదు చేసిన వ్యక్తి ఎవరన్నది తెలియకపోయినా.. దర్యాప్తులో పాఠశాల నిర్వహణ సక్రమంగా ఉందని, హెచ్‌ఎం పాఠశాలకు సకాలంలోనే హాజరవుతున్నారని బ్రహ్మాజీ తెలిపారు. విద్యా శాఖ పరంగా అన్ని అంశాలను ఆయన పరిశీలించి నివేదిక తయారు చేశారు. ఆయన వెంట ఎంఈఓ శ్రీనివాసరావు, హెచ్‌ఎం జగన్నాథం, గ్రామస్తులు ఉన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు వైద్యసేవలు


అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ తిరుమల ప్రసాద్

పార్వతీపురం టౌన్: మండలంలోని అడ్డాపుశీల గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ విధానంలో డాక్టర్ తిరుమల ప్రసాద్ వైద్యసేవలు అందించారు. చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రంలో వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో నెలకు రెండుసార్లు వైద్య శిబిరాలు నిర్వహించి పూర్తి స్థాయిలో వైద్యపరీక్షలు చేసి కార్పొరేట్ తరహా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్‌పై శిక్షణ


హెచ్‌ఎంల శిక్షణలో మాట్లాడుతున్న డిప్యూటీ ఈఓ బ్రహ్మాజీ

బలిజిపేట: పాఠశాల నిధుల సమగ్ర దర్యాప్తు నిమిత్తం పాఠశాలకు వెచ్చించిన ఖర్చులను యాప్‌లో అప్‌లోడ్ చేసే విధానంపై పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. బలిజిపేట ఎంపీడీఓ కార్యాలయంలో ఎంఈఓ శ్రీనివాసరావు అధ్యక్షతన శిక్షణా కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ డీఈఓ బ్రహ్మాజీ మాట్లాడుతూ పాఠశాలలకు మంజూరైన వివిధ రకాల నిధుల సమగ్ర దర్యాప్తు నిమిత్తం ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్‌ను అందరు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. దానిలో పాఠశాలకు మంజూరైన నిధులు, వాటి ఖర్చుల వివరాలను సమగ్రంగా అప్‌లోడ్ చేయాలన్నారు. వీటికి సంబంధించిన రశీదులు ఉంచుకోవాలని సూచించారు. అప్‌లోడ్ జరిగిన వాటిపై ఆడిట్ నిర్వహించే సమయంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వేతనదారులు అప్రమత్తంగా ఉండాలి


పణుకువలసలో ఉపాధి పనిని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

బలిజిపేట: వేసవి దృష్ట్యా ఉపాధి వేతనదారులు వడదెబ్బకు గురికాకుండా ఉండాలని ఎంపీడీఓ భానుమూర్తి తెలిపారు. పణుకువలసలో ఉపాధి పనిని ఆయన బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. వేతనదారులతో మాట్లాడుతూ పనికి వేళకు రావాలని సూచించారు. ఎండలేని సమయంలో పని చేయడం వలన ఎవరికి ఎటువంటి సమస్యలు ఉండవన్నారు. వేతనదారులు మంచినీరు తెచ్చుకోవాలని సూచించారు. పని ప్రదేశంలో మౌలిక సదుపాయాల కల్పించాలని సిబ్బందికి సూచించారు. ముందస్తు కొలతలు ఇచ్చి పని చేయించాలని సూచించారు. కొలతలు సక్రమంగా లేకపోతే చేసిన పనికి తగిన గిట్టుబాటు వేతనం అందదని, సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా పనివేళలు తప్పనిసరిగా పాటించాలని వేతనదారులకు సూచించారు. ఆయన వెంట ఏపీఓ కేశవరావు, సిబ్బంది ఉన్నారు.

పండుగ ఏర్పాట్లు పూర్తి చేయండి

సాలూరు: మామిడిపల్లి గ్రామదేవతల పండుగ ఏర్పాట్లు పూర్తి చేయాలని డీఎల్‌పీఓ దేవకుమార్ సూచించారు. మామిడిపల్లి గ్రామంలో సచివాలయ ఉద్యోగులు, సిబ్బందితో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. వచ్చే నెల నుండి జరగనున్న పండుగ నేపథ్యంలో ఏర్పాట్లపై ఆరా తీశారు. శాఖా పరంగా పారిశుద్ధ్య పనులు నిర్వహణ తదితర అంశాల గురించి చర్చించి ఏర్పాట్లు పక్కాగా చేయాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు.

రైతులకు మేలు చేయాలి


గోపాలకృష్ణను అభినందిస్తున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి, తదితరులు

కొమరాడ: శివిని ప్రాథమిక సహకార సంస్థను అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు రైతులకు అందుబాటు ఉంటూ సేవలందించాలని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. పీఏసీఎస్ నూతన చైర్మన్‌గా పప్పల గోపాలకృష్ణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం సొసైటీల ద్వారా రైతులకు అతి తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తోందన్నారు. రైతుల రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సొసైటీ చైర్మన్ గోపాలకృష్ణ మాట్లాడుతూ.. తనకు సొసైటీ చైర్మన్ పదవి వచ్చేలా సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. పీఏసీఎస్ అభివృద్ధికి, రైతులకు మేలు చేసేందుకు అంకిత భావంతో పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో సొసైటీ సీఈఓ పాండురంగ, డైరెక్టర్ పైల వెంకటరమణ, ఎంపీపీ శెట్టి శ్యామల, జెడ్పీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి లక్ష్మి, వైస్ ఎంపీపీ నంగిరెడ్డి శరత్‌బాబు, కన్వీనర్ డి.జనార్దనరావు, సీనియర్ నాయకులు శెట్టి మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'జగనన్నే మా భవిష్యత్తు'


పార్వతీపురం టౌన్ లబ్ధిదారు ఇంటికి స్టిక్కర్‌ను అతికిస్తున్న ఎమ్మెల్యే జోగారావు తదితరులు


సీతానగరం: అప్పయ్యపేటలో 'జగనన్నే మా భవిష్యత్తు' పీపుల్స్ సర్వే నిర్వహిస్తున్న ఎంపీటీసీ బి.కుసుమ తదితరులు

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో తమ భవిష్యత్తు బాగుందని ప్రజలు జేజేలు పలుకుతున్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం పట్టణంలోని 19వ వార్డులో పర్యటించారు. అక్కడి ప్రజలు ఆయనకు సాదర స్వాగతం పలుకుతూ జగనన్న పాలనకు మద్దతుగా నిలిచారు. జగనన్న స్టిక్కర్లను తమ ఇళ్లకు అతికించారు. అలాగే పలు చోట్ల జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా జగనన్నకు మద్దతుగా ఉంటామని భరోసా ఇచ్చారు. – సాక్షి నెట్‌వర్క్

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత


వెంకంపేట గ్రామంలో ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురం టౌన్: సంక్షేమానికి, అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్న ఏకైక ప్రభుత్వం, వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదల పక్షాన నిలుస్తున్నారన్నారు. పార్వతీపురం మండలంలో వెంకంపేట గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా ఆతీథ్య స్వాగతం పలికారు. గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి ప్రజలతో మాట్లాడారు. అమ్మ ఒడి వచ్చిందా, రైతు భరోసా వచ్చిందా, పింఛన్ ఇంటి వద్దకే వచ్చి ఇస్తున్నారా.. అంటూ ఆరా తీశారు. సంక్షేమ పథకాల అమలు తీరును వివరించిన ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అర్హులకు ఏదైనా అన్యాయం జరుగుతుందా తదితర విషయాలు తెలుసుకొనేందుకే తాము వచ్చామని వివరించారు. లబ్ధిదారులు సంతృప్తి చెందడంతో ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఏఎంసీ చైర్మన్ భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ శిద్దా జగన్నాధరావు, మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మి రమేష్, పీఏసీఎస్ చైర్మన్ తీళ్ల శివన్నాయుడు, తీళ్ల సుభద్రమ్మ, స్థానిక సర్పంచ్ తీళ్ల కృష్ణారావు, ఎంపీటీసీ సభ్యులు స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు జేసీఎస్ కన్వీనర్, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్ప్రేయింగ్‌పై దృష్టి సారించాలి : డీఎంహెచ్ఓ


సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ జగన్నాథరావు

పార్వతీపురం టౌన్: జిల్లాలో స్ప్రేయింగ్‌పై దృష్టి సారించాలని ప్రోగ్రాం అధికారులను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.బి.జగన్నాథరావు ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాయంలో ప్రోగ్రాం అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. మలేరియా, డెంగీ జ్వరాలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. దోమలు ప్రబలకుండా ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ సక్రమంగా జరిగేలా చూసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ప్రోగ్రాం అధికారులకు కేటాయించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఐఎంఆర్, ఎంఎంఆర్‌ను తగ్గించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను ఎప్పటికప్పుడు సందర్శించి అందరు వైద్యాధికారులు సమయ వేళలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆయనన్నారు. ఫ్యామిలీ డాక్టరులో14 రకాల పరీక్షలు, 68 రకాల మందులు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్‌బీఎస్‌కె ప్రాజెక్టు అధికారి డా.ధవళ భాస్కరరావు, ప్రోగ్రాం అధికారులు నవీన్, జగన్‌మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.